క్లుప్తంగా

బస్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్సీకి వినతి



ఎమ్మెల్సీ విన్నవిస్తున్న ఇటిక్యాల నాయకులు

రాయికల్: మండలంలోని ఇటిక్యాల మోడల్ స్కూల్ విద్యార్థుల సౌకార్యకర్థం బస్ సౌకర్యం కల్పించాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సరైన సమయంలో బస్సులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డీఎంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాధ ఆదిరెడ్డి, మాజీ ఎంపీపీ కాటిపల్లి గంగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి



మాట్లాడుతున్న సీఐ కోటేశ్వర్, ఎస్సై అశోక్

మల్యాల: మండలంలో వినాయక నవరాత్రోత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని మల్యాల సీఐ బిల్లా కోటేశ్వర్ అన్నారు. సీఐ కార్యాలయంలో ఎస్సై అశోక్‌తో కలిసి మాట్లాడుతూ ఈ నెల 18న జరిగే వినాయక చవితి పండుగ సందర్భంగా నెలకొల్పే వినాయక మంటపాల వివరాలను పోలీసు శాఖ రూపొందించిన పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని అన్నారు. గణేశ్ ఉత్సవాల నిర్వాహకులు విగ్రహాలను వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయుటకు ముందస్తు సమాచారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఇవ్వాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులు నమ్మవద్దని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా డయల్ 100కు లేదా సీఐ 8712656818, ఎస్సై 8712656830కు సమాచారం ఇవ్వాలని సీఐ పేర్కొన్నారు.


పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి



కొత్తపేటలో బ్లీచింగ్‌పౌడర్ చల్లిస్తున్న ఎంపీడీవో

రాయికల్: పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో సంతోష్‌కుమార్ అన్నారు. శుక్రవారం రాయికల్ మండలం కొత్తపేట, మూటపల్లి గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి మురికికాలువల్లో నిలువ ఉన్న నీటిని తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఆయన వెంట సర్పంచులు రాజేశం, తిరుపతి ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

బుగ్గారం: సైబర్ నేరాలపై మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో కళా ప్రదర్శన ఇచ్చారు. విభూతి బ్రదర్స్ కల్చరల్ సొసైటీ ప్రతినిధులు చిరంజీవి,జయశంకర్ ఇచ్చిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అలాగే బుర్రకథ పలువురిని అలరించింది. సైబర్ మోసగాళ్లు వివిధ మార్గాలలో బ్యాంకు వినియోగదారుల నుండి సమాచారం ఎలా దొంగిలిస్తారో చక్కగా వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుమలత, నాయకులు మూల శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ గిరిబాబు, మహిళా సంఘాల కో ఆర్డినేటర్ శ్రీనివాస్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

'జీవన్‌రెడ్డిపై కవిత అనుచిత వ్యాఖ్యలు సరికాదు'

మెట్‌పల్లి: జీవన్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకుడు కొమొరెడ్డి కరం అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాట్లాడారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎలాంటి మచ్చ లేని జీవన్‌రెడ్డిని లిక్కర్ స్కాంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న కవిత విమర్శించడం సిగ్గు చేటన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో అవినీతి రాజ్యమేలుతోందని, జీవన్‌రెడ్డిని విమర్శించే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు యామ రాజయ్య, అశోక్, రైసుద్దీన్, బత్తుల ప్రసాద్ ఉన్నారు.

మూలుగుతున్న స్పోర్ట్స్ కిట్లు

- మండల కార్యాలయంలోనే స్పోర్ట్స్ కిట్లు
- నెలరోజులుగా పంచాయతీలకు పంపిణీ చేయని వైనం



పెగడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో స్పోర్ట్స్ కిట్లు

పెగడపల్లి: తెలంగాణ గ్రామీణ క్రీడలకు సంబంధించిన క్రీడా పరికరాలు, ఆట వస్తువులను ప్రభుత్వం సరఫరా చేసింది. క్రీడా కిట్లను గ్రామ పంచాయతీలకు అందజేయక పోవడంతో నెల రోజులుగా మండల పరిషత్ కార్యాలయంలో మూలుగుతున్నాయి. ప్రభుత్వం నుంచి వచ్చిన కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు ఇవే.. మేజరింగ్ టేపు 1, డిస్కస్ త్రో 1, 2 కిలోలు, టెన్నికాయిట్ రింగ్‌లు 6, స్కిప్పింగ్ రోప్‌లు 4, ప్లాస్టిక్ విజిల్స్ 3, స్టాప్ అండ్ గో వాచెస్ 1, సింథటిక్ వాలీబాల్ 1, నెట్ 1, సైకిల్ పంపు బిగ్ సైజ్ (ఫుట్ పంపు)1తో పాటు జిమ్‌లో ఉండే డంబెల్స్ 2,5. 5.0. 7.5 కిలోలవి మూడు సెట్లు, టీ షర్టు 75, క్రికెట్ బ్యాట్ నెం. 5, కశ్మీర్ విల్లో 1, ఫుల్ సైజ్ బ్యాట్ 1, బ్యాటింగ్ గ్లౌజులు ఒక జత, లెగ్ ప్యాడ్లు రెండు జతలు, వికెట్ కీపింగ్ లెగ్‌గార్డు ప్యాడ్ ఒక జత, స్టంప్స్ సెట్ 2 జతలు, లబ్‌డామినల్ గార్డ్స్ 2 జతలు, ప్రాక్టీబాల్స్ 6, ఆర్మ్ గార్డ్స్ 2, థై ప్యాడ్లు 4, క్రికెట్ కిట్ బ్యాగ్ 1 చొప్పున క్రీడలకు సంబంధించిన కిట్లు సరఫరా అయ్యాయి. వీటి పంపిణీకి అధికారులు చర్యలు తీసుకోవడం లేదు.

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

ఏడాది క్రితం గ్రామాల్లో నిర్మించిన క్రీడా ప్రాంగణాలు తోరణాలు (బోర్డుల)కే పరిమితమయ్యాయి. లక్షలు వెచ్చించి నిర్మించిన ప్రాంగణాలు, లక్షల విలువ చేసే క్రీడా సామగ్రిని యువతకు ఉపయోగపడే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రాంగణాలు, క్రీడా కిట్లు నిరుపయోగమవుతున్నాయని క్రీడాకారులు, విద్యార్థులు పేర్కొంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామీణ క్రీడా ప్రాంగణాల్లో క్రీడలకు సంబంధించిన అన్ని రకాల సదుపాయాలు కల్పించి మండల పరిషత్ కార్యాలయంలో వృథాగా ఉంటున్న స్పోర్ట్స్ కిట్లను గ్రామ పంచాయతీలకు పంపిణీ చేయాలని గ్రామీణ క్రీడాకారులు, యువత కోరుతున్నారు. క్రీడా పరికరాల పంపిణీ విషయంపై ఎంపీడీవో పుల్లయ్యను సంప్రదించగా తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలకు ప్రభుత్వం స్పోర్ట్స్ కిట్లను సరఫరా చేసింది. అయితే గ్రామ పంచాయతీలకు పంపిణీ చేయాలన్న దానిపై మాకు ఆదేశాలు రాకపోవడంతో పంపిణీ చేయడం లేదని ఎంపీడీవో స్పష్టం చేశారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల నిరసన





రాయికల్‌లో కళ్లకు గంతలు కట్టుకుని, పెగడపల్లిలో బతుకమ్మ ఆడుతూ నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

రాయికల్: తమ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం ఐదో రోజుకు చేరింది. వీరికి కాంగ్రెస్ నాయకులు సంఘీభావం ప్రకటించారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు కళ్లకు గంతలు కట్టుకుని వినూత్నంగా నిరసన చేపట్టారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ జన సమితి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కంతి మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలో అంగన్‌వాడీ టీచర్ల సమ్మె శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు.

ధర్మపురి: అంగన్‌వాడీల నిరవదిక సమ్మె శుక్రవారం ఐదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం గ్రాట్యూటీ, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌తో పాటు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

పెగడపల్లి:సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి ఐదో రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా బతుకమ్మ ఆడుతూ. పాడుతూ నిరసన వ్యక్తం చేశారు.

గొల్లపల్లి: అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెకు శుక్రవారం బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి నక్క విజయ్ కుమార్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ముగిసిన ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు



కబడ్డీలో తలపడుతున్న విద్యార్థులు

వెల్గటూర్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వెల్గటూర్ మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు శుక్రవారం ముగిశాయి. మండల స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు పంపిస్తామని ఎంఈవో బత్తుల భూమయ్య తెలిపారు.

కబడ్డీలో సత్తా చాటిన వెల్లుల విద్యార్థినులు

మెట్‌పల్లిరూరల్: మండలంలోని వెల్లుల జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థినులు కబడ్డీ పోటీల్లో సత్తా చాటారు.శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ అండర్-17 విభాగం ఫైనల్స్‌లో మండల స్థాయి పోటీల్లో మొదటి స్థానంలో నిలిచారు. ఏడుగురు విద్యార్థినులు 20 న జగిత్యాలలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని పీఈటీ డాకూరి రవి తెలిపారు.

సారంగాపూర్: బీర్‌పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మండల స్థాయి క్రీడలు శుక్రవారం ముగిశాయి. వర్షం కారణంగా గురువారం జరగాల్సిన క్రీడలను శుక్రవారం నిర్వహించారు.

జిల్లాస్థాయి క్రీడా పోటీలకు మోడల్‌స్కూల్ విద్యార్థుల ఎంపిక

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్‌లో రెండు రోజులుగా జరిగిన ఎస్జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీల్లో మోడల్‌స్కూల్ పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థులు తమ ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నాగసుధారాణి, పీడీ వినిత్‌కుమార్, అజీమ్ తెలిపారు.

కథలాపూర్: ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి క్రీడలకు కథలాపూర్ మండల జట్టును ఎంపిక చేసినట్లు పీఈటీలు రవీందర్, వినోద్ తెలిపారు. అండర్-14, 17 విభాగాల్లో బాలబాలికలు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలకు 12 జట్లను ఎంపిక చేశామన్నారు.

ఇబ్రహీంపట్నం : మండలకేంద్రంలో నిర్వహించిన మండలస్థాయి క్రీడల ఎంపిక పోటీలు శుక్రవారం ముగిశాయి. 95 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ కృష్ణప్రసాద్, హెచ్‌ఎం గణేశ్ తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలే మా ధైర్యం

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల: అభివృద్ధి సంక్షేమ పథకాలే మా ధైర్యమని, అన్ని వర్గాల ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపుతూ సీఎం కేసీఆర్ అండగా ఉంటున్నారని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పురాణిపేటలోని హైస్కూల్‌లో రూ.5 లక్షలతో నిర్మిస్తున్న మరుగుదొడ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు రమ, కూసరి అనిల్, కూతురు రాజేశ్ పాల్గొన్నారు.

పేదలకు వైద్యం అందించడం అభినందనీయం

జగిత్యాలరూరల్: గ్రామీణ నిరుపేదలకు సంచార వాహనాల ద్వారా వైద్యసేవలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లిలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, ప్రభుత్వం సంయుక్తంగా వృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్ ఆరోగ్య సంరక్షణ కోసం మొబైల్ మెడికేర్ యూనిట్ పేరిట ఉచిత వైద్య చికిత్స సంచార వాహనం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ, సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, జిల్లా సంక్షేమాధికారి నరేశ్, సర్పంచ్ న్యాడం రత్నమాల, నాయకులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

రాయికల్: ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలో నిర్వహించి ఓటరు నమోదు ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, కమిషనర్ సంతోష్‌కుమార్, మేనేజర్ వెంకటి, ప్రత్యూష, శరణ్య, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

మన ప్రజాస్వామ్యం గొప్పది

కోరుట్ల: ప్రపంచంలోనే భారత ప్రజాస్వామ్యం గొప్పదని ఆర్డీవో రాజేశ్వర్ అన్నారు. అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా మున్సిపల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతీఒక్కరు విధిగా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన యువతీయువకులు ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, తహసీల్దార్ కిషన్, వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, మున్సిపల్ డీఈఈ అభినయ్, టీపీవో ప్రవీణ్ కుమార్, మేనేజర్ శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'గడప గడపకు కాంగ్రెస్' ప్రచారం



ప్రచారం చేస్తున్న గజ్జెల స్వామి

ధర్మపురి: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేయాలని కాంగ్రెస్ నాయకుడు గజ్జెల స్వామి అన్నారు. మండలంలోని జైనా, దమ్మన్నపేట, రాజారం, దొంతాపూర్, మగ్గిడి గ్రామాల్లో శుక్రవారం గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం చేపట్టారు. గత ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి అమలు కాలేదని తిరిగి ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని కోరారు.. అధిష్టానం ఆదేశిస్తే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున పోటీ చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ

కథలాపూర్: మండలంలోని పోసానిపేటలో మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రైతు, ఎస్సీ, ఎస్టీ, యూత్ డిక్లరేషన్ కరపత్రాలు శుక్రవారం ఇంటింటా పంపిణీ చేశారు. పేద ప్రజల సంక్షేమం గురించి ఆలోచించేది కాంగ్రెస్‌పార్టీ అని నాయకులు వివరించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలను ఆర్థికంగా కృంగిపోయేలా చేసిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్‌కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జవ్వాజి చౌదరి, నాయకులు సంతోష్, గంగారెడ్డి, వంశీ పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి కృషి

- కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

కోరుట్ల రూరల్: ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఫీల్డ్ అసిస్టెంట్ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించారు. 17 ఏళ్లుగా కేవలం రూ.9800 వేతనంతో పని చేస్తున్నామని, నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగాయని తమకు ఉద్యోగ భద్రత కల్పనతో పాటు కనీస వేతనం రూ. 24 వేలు పెంచాలని వినతి పత్రంలో కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య, జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, ఎంపీపీ తోట నారాయణ, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావు, మెట్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రావు, బీఆర్‌ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు అనిల్ రాజేష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గజబింక శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పోలీసుల కార్డెన్ సెర్చ్

గొల్లపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై నరేశ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం గొల్లపల్లి నల్లగుట్ట ప్రాంతంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా వాహనాలు తనిఖీ చేశారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది జోగం వేణు, విష్ణు, నరేశ్ పాల్గొన్నారు.

కథలాపూర్‌లో పోలీసుల నాకా బందీ

కథలాపూర్: మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం పోలీసులు నాకబందీ నిర్వహించారు. నెంబర్ ప్లేట్‌లేని, నెంబర్ ప్లేట్ టాంపరింగ్ చేసిన నాలుగు బైక్‌లను సీజ్ చేసినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడిపిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై కిరణ్‌కుమార్ పేర్కొన్నారు.

పెగడపల్లి: మండల కేంద్రంలో ఎస్సై సతీశ్ ఆధర్యంలో శుక్రవారం రాత్రి నాకా బంధు నిర్వహించారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించారు. ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏఎస్సై సత్తయ్య, పీసీలు వెంకటరెడ్డి, సంపత్, ఉదయ్‌కుమార్, ఎల్లయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

మల్లాపూర్: మండల కేంద్రంతో పాటు మొగిలిపేట, సంగెం-శ్రీరాంపూర్ గ్రామాల్లో ప్రభుత్వ భూమిని ఎవరైనా ఆక్రమిస్తే కఠినచర్యలు తప్పవని తహసీల్దార్ వీర్‌సింగ్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో మాట్లాడారు. మల్లాపూర్, మొగిలిపేట, సంగెం-శ్రీరాంపూర్ గ్రామాల శివారులోని 1040 సర్వేనెంబర్‌లో ప్రభుత్వ భూమిని మల్లాపూర్‌కి చెందిన కనకసోమేశ్వర బంజార తండా వాసులు కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారన్నారు. సదరు భూమిపై వివాదం ఉందని, ఆర్డీవో ఆదేశాలను పట్టించుకోకుండా ఈ నెల 13న 1040లోని ప్రభుత్వ భూమిని కబ్జా చేసుందుకు యత్నించటంతో ఆరుగురు బంజారతండా వాసులపై పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైందన్నారు. ఎవరైనా ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు యత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఆర్‌ఐలు సురేశ్, రాజేశ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

భూమికి పట్టాలు ఇవ్వాలని వినతి

మల్లాపూర్: 50 ఏళ్లుగా సాగు చేస్తున్నాం.. మాకు పట్టాలు ఇప్పియండి సారూ.. అంటూ బంజార తండా గిరిజనులు అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. కనకసోమేశ్వర బంజార తండా గిరిజనులు శుక్రవారం తహసీల్దార్ వీర్‌సింగ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామశివారులోని సర్వే నెంబర్ 1040/1/1/1 లో ఉన్న భూమిని బంజార తండా గిరిజనులం 50 ఏళ్లుగా సాగు చేస్తున్నామని, కాగా ఇటీవల 1040లో ఉన్న భూమి ప్రభుత్వ భూమిగా నిర్ధారణ చేసిన రెవెన్యూ అధికారులు ఆ భూమిలో ఇతరులేవరికి హక్కులు కల్పించవద్దన్నారు. నిరుపేదలైన తమకు భూపంపిణీ కింద పట్టాలు చేసి ఇవ్వగలరని విన్నవించారు. అధికారులు స్పందించకుంటే పట్టాలు ఇచ్చే వరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో బంజార తండావాసులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

జగిత్యాల: మహిళలు అన్ని రంగాల్లో రాణించి సాధికారత సాధించాలని మహిళ సాధికారత జిల్లా కో-ఆర్డినేటర్ అశ్విని అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఖిలాగడ్డ మైనార్టీ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలుసుకోవాలని, బాల్య వివాహాల వల్ల జరిగే వచ్చే నష్టాల గురించి వివరించారు. సెల్ ఫోన్లు వాడకూడదని, ఫోక్సో చట్టం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుచరిత, గౌతమి, హేమశ్రీ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

విషజ్వరాలు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి

మల్లాపూర్: సీజనల్ వ్యాధులు, విషజ్వరాలు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సబ్ యూనిట్ అధికారి మీర్జా విలయత్ బేగ్ అన్నారు. మండలంలోని రాఘవపేటలో శుక్రవారం నిర్వహించిన హెల్త్ క్యాంప్‌ను ఆయన సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఆరోగ్యసూత్రాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నత్తి లావణ్య, ఉపసర్పంచ్ ఎండీ.అమినోద్దిన్, హెల్త్ సూపర్‌వైజర్ ఇందిర, నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌ను పరిశీలించిన ఎస్‌ఈ

కథలాపూర్: మండలకేంద్రంలో 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ట్రాన్స్‌కో ఎస్‌ఈ సత్యనారాయణ శుక్రవారం పరిశీలించారు. సబ్‌స్టేషన్ పరిధిలోని కథలాపూర్, మేడిపెల్లి మండలాలకు సంబంధించి విద్యుత్ వినియోగం ఏ మేరకు ఉందనే విషయాన్ని రికార్డుల్లో పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సబ్‌స్టేషన్‌కు ప్రత్యేకంగా లైన్ ఏర్పాటు చేస్తామన్నారు. ఆయన వెంట ఏడీఈ నాగేశ్, ఏఈ జమీల్‌పాషా ఉన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన

ధర్మపురి: 18 ఏళ్ల యువతీ, యువకులు ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ కోరారు. ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం కమిషనర్ రమేశ్ ఆధ్వర్యంలో ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సారంగాపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు శుక్రవారం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీవీప్యాట్‌లపై అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ తఫాజుల్లా హుస్సేన్, ప్రిన్సిపాల్ కొంక వేణు, పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు ప్రధానమైనది

మల్లాపూర్: ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత ప్రధానమైనదని చిట్టాపూర్ జిల్లా పరిషత్ హెచ్‌ఎం పిన్నంశెట్టి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చిట్టాపూర్ జిల్లా పరిషత ఉన్నత పాఠశాలలో శుక్రవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు ఉన్నత వైద్య సేవలు అందిస్తా

ఇబ్రహీంపట్నం: గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను అందిస్తానని వైద్యాధికారి ఉదయ్‌కుమార్ అన్నారు. ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టినఉదయ్‌కుమార్‌ను వైద్య సిబ్బంది శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో విజయభాస్కర్, ఫార్మసిస్ట్ ఉదయ్‌ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ వర్కింట్ ప్రెసిడెంట్‌గా మారుతి

మల్యాల: కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొండగట్టుకు చెందిన కొలకాని మారుతిని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా మధు నియమించారు. తన నియామకానికి కృషి చేసిన నాయకులకు మారుతి కృతజ్ఞతలు తెలిపారు.

మహేందర్‌కు రూ.5 వేల ఆర్థికసాయం

రాయికల్: మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన విద్యార్థి మహేందర్ ఎంబీబీఎస్ చదువుల కోసం దాతలు ముందుకు వస్తున్నారు. ఈనెల 12న 'డాక్టర్ కోర్సు పూర్తి చేయాలనుంది' అనే శీర్షికన సాక్షిలో ప్రచురితమైన కథనానికి శుక్రవారం జగిత్యాల జిల్లా సహాయక బృందం సభ్యులు రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు మారుతిరెడ్డి, శ్రీనివాస్ యాదవ్, మహర్షి, హరీశ్‌రావు,రాజేశ్వర్‌రావు, సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాలరూరల్: పట్టణంలోని హౌసింగ్‌బోర్డు సబ్ స్టేషన్ పరిధిలోని వాణీనగనర్, తులసీనగర్, బీట్ బజార్, గీతా విద్యాలయం, నటరాజ్ చౌరస్తా, బసవ కూడలి, ఇస్లాంపుర, నిజామాబాద్‌రోడ్, పురాణిపేటలో శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్‌సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఏఈ రహీం తెలిపారు.

ఇంజినీర్స్ డే వేడుకలు

మెట్‌పల్లి: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో శుక్రవారం ఇంజినీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఇంజినీర్లను సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఆంజనేయులు, ఆనంద్‌రెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఇంజినీర్ల కృషి అభినందనీయం

మల్లాపూర్: దేశ, రాష్ట్ర అభివృద్ధిలో ఇంజినీర్ల చేస్తున్న కృషి అభినందనీయమని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ అన్నారు. ఇంజినీరింగ్ డే సందర్భంగా మల్లాపూర్‌లో ఎస్సారెస్పీ ఏఈ రాకేశ్, ట్రాన్స్‌కో సబ్ ఇంజినీర్ సంతోష్‌లను సన్మానించారు. కార్యక్రమాల్లో లయన్స్‌క్లబ్ రిజనల్ సెక్రటరీ రుద్ర రాంప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

విరాట్ విశ్వకర్మను ఆదర్శంగా తీసుకోవాలి

గొల్లపల్లి: విరాట్ విశ్వకర్మను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడవాలని విశ్వకర్మ సంఘం గౌరవ అధ్యక్షుడు తాడూరి సత్యనారాయణ, అధ్యక్షుడు శ్రీకోటి భూమయ్య అన్నారు.శుక్రవారం గొల్లపల్లి లో విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలవేసి నివాళి అర్పించారు. సంఘం మాజీ అధ్యక్షుడు సజ్జనపు శ్రీనివాస్ వేదపండితులు, కుల పెద్దలను సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు శ్యాం, టివి సత్యం, చింతల సత్యం, భాస్కరా చారి, రవి, కరుణాకర్, వంశీ,తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్, ఉప సర్పంచ్‌కు సన్మానం

ఇబ్రహీంపట్నం: గ్రామాన్ని మరింత అభివృవద్ధి చేస్తానని సర్పంచ్ నేమూరి లత అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ అవార్డు అందుకున్న సర్పంచ్ లత, ఉపసర్పంచ్ రాంరెడ్డిని గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ బద్దం గోపి, రైతు జిల్లా అధ్యక్షుడు నల్ల రమేశ్, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాజేందర్ యాదవ్,కల్లెడ రాజశేఖర్, వార్డు సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.